ప్రారంభానికి మోక్షమెప్పుడో..?

చెన్నూర్ రూరల్, జూన్ 13: చెన్నూర్ మండలంలోని కొమ్మెర గ్రామంలో హెల్త్ సబ్‌సెంటర్‌కు నూతన భవన నిర్మాణానికి కేసీఆర్ సర్కారు హయాంలో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ రూ. 18 లక్షలను మంజూరు చేయించారు. నూతన భవన నిర్మాణం తుది దశ పనులు సంవత్సరమైనా పూర్తి కావడంలేదు. సంబంధిత అధికారులు నిర్మాణ పనులు, మరమ్మతులు పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రారంభానికి నోచుకోని కొమ్మెర హెల్త్ సబ్ సెంటర్ →

జడ్పీ సమావేశం వాయిదా

హాజీపూర్, జూన్ 13 : జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు నిర్వహించే జిల్లా పరిషత్ సమావేశాన్ని కొన్ని అనివార్య కారణాలతో ఈ నెల 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు జడ్పీ సీఈవో గణపతి తెలిపారు. 15వ తేదీన నిర్వహించ నున్నట్లు తెలిపారు.

ఫొటోగ్రఫీలో గోల్డ్ మెడల్

గోల్డ్ మెడల్ అందుకున్న సాయికృష్ణ

లక్షెట్టిపేట,జూన్ 13: జాతీయస్థాయి 90వ సిగ్మా ఫొటోగ్రఫీ ఆఫ్ వర్క్‌షాప్‌లో పట్టణా నికి చెందిన ఇందూర్ సాయికృష్ణ ఫొటోగ్రా ఫర్ ప్రతిభ చూపారు. ఈ నెల 6 నుంచి 12వరకు కులుమనాలిలో జరిగిన జాతీయ స్థాయి ఫొటోగ్రఫీ వర్క్‌షాప్ నిర్వహించారు. సాయికృష్ణ ట్రావెల్ ఫొటోగ్రఫీలో ప్రతిభ కనబర్చాడు. అకాడమీ చైర్మన్ శేఖర్ మీదు గా సాయికృష్ణ గోల్డ్‌మెడల్, ప్రశంసాప త్రాన్ని అందుకున్నాడు. సాయికృష్ణను తోటి ఫొటోగ్రాఫర్లు, మిత్రులు అభినందించారు.

IN THE COURT OF THE HON`BLE SENIOR CIVIL JUDGE AT HUZURABAD
A.S.NO. 13 OF 2019
IN
O.S. NO. 41 OF 2010
Between:
KAPIL CHIT FUNDS PVT LTD,
HUZURABAD Branch
...Appellant / Plaintiff
AND
E. SURENDER & Others ...
Plaintiff / Defendants
SUIT NOTICES THROUGH PUBLICATION
D1. Elkapally Surender, S/o. Anandam, Age: 23 Years, Occ: Agriculture, H.NO. 1124, Pothireddypeta, Mdl: Huzurabad, Dist: Karimnagar.
D2. Nalugonda Kumuraiah, S/o. Posham, Age: 45 Years, Occ: Coal Filler, O/o KK-5 Incline, Mandhamarri, R/o. H.NO. 17 Shanthikani, Bellampally, District: Manchirial
D3. Kondapakala, Devaiah, S/o. Ramaiah, Age: 52 Years, Occ: Coal Filler, Mandhamarri, R/o. H.No.113, Shanthikani, Bellampally, District: Manchirial.
D5. Nampally Srinivas, S/o. Rajaiah, Age: 35 Years, Occ: Branch Manager, O/o. Kapil Chit Funds Pvt. Ltd, Godhavarikhani, District:Karimnagar.
Please take notice that the plaintiff in the above case filed a suit against you for recovery of the suit amount and the same is posted. On 05/07/2024 for your appearance, you are hereby summoned to appear on 05/07/2024 at 10:30 A.M before the Hon'ble court in person or through advocate, otherwise the case will be decided in your absentee.
(BY ORDER OF THE COURT)
Sd/- G. SAMMI REDDY
ADVOCATE FOR PLAINTIFF, HUZURABAD

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
I, GHAZI TAHERUDDIN QAISER (Old Name) S/o. GHAZI ISLAMUDDIN R/o.H.No.1-4-14/B/1, Masood Nagar, Adilabad. is here by declare that, Hence forthbe known as "GAZI TAHERUDDIN" (New name) as per all related documents, holding Passport No.U392575 Dt.10-07-1995 to 09-07-2005 issued at Hyderabad Hence Declared.

CERTIFICATES LOST
I, am GUDALA SAI SUMANTH S/o. SRINIVAS R/o.H.No.1-35, Vengwapet Village, Mdl. & Dist. Nirmal, Telangana. My Certificates have been theft from RS Reddy Boys Hostel, Ayodhya nagar, Mehdipatnam, Hyderabad on 18-03-2024, If any could find them please contact to the below number.
Cell: 8309257577

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

పశువుల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు

సిర్పూర్(టీ) : పట్టుకున్న పశువుల వాహనం

సిర్పూర్(టీ), జూన్ 13 : సిర్పూర్(టీ) మండలం మీదుగా మహారాష్ట్ర నుంచి హైద రాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న 38 పశు వులను సిర్పూర్(టీ) ఎస్ఐ దీకొండ రమేశ్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..మహారా ష్ట్రలోని గోండ్‌పిప్రి నుంచి హైదరాబాద్‌కు లారీలో యథేచ్ఛగా 38 పశువులను అక్ర మంగా తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు గురువారం తెల్లవారుజామున సిర్పూర్(టీ) గ్రామ సమీపంలో పట్టుకు న్నట్లు తెలిపారు. దీంతో 38 పశువులను కాగజ్‌నగర్‌లోని గోశాలకు తరలించారు. ఈ మేరకు అక్రమ రవాణాకు పాల్పడిన షేక్ జమీల్, షేక్ అర్బాజ్, మహమ్మద్ షేక్ జైనుద్దీన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేశ్ తెలిపారు.

కౌటాల, జూన్ 13 : మహారాష్ట్ర నుంచి హైద రాబాదక్ అక్రమంగా పశువులను తరలి స్తున్న లారీని గురువారం మండలంలోని ముత్తంపేట గ్రామ శివారులో పట్టుకున్నట్లు ఎస్సై మధుకర్ తెలిపారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా గుగ్గూస్ గ్రామానికి చెందిన నయిముద్దీన్ షేక్, కోర్పన గ్రామా నికి చెందిన మున్న రహెమాన్ షేక్‌లు పశు వులను తరలిస్తుండగా పట్టుకున్నారు. వీరి ద్దరిపై కేసు నమోదు చేశారు. 6 పశువులు మృతి చెందగా 26 పశువులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దండేపల్లిలో..

దండేపల్లి,జూన్13: దండేపల్లి మండలం లోని గూడెం చెక్‌పోస్ట్ వద్ద గురువారం అక్ర మంగా తరలిస్తున్న 18 పశువులు(ఎడ్లు) పట్టుకున్నట్లు ఎస్ భూమేశ్ తెలిపారు. వాహనంలో పశువులను తరలిస్తుండగా పట్టుకొని మేదరిపేట గోశాలకు తరలిం చారు. పశువులు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి నుంచి హైదరాబాద్‌కు తరలి స్తున్నట్లు తెలిపారు. వ్యాన్ డ్రైవర్ జైనల్, ఓనర్ ఫిరోద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మందమర్రి మండలంలో 32 పశువులు

మందమర్రి, జూన్ 13: కుమ్రం భీం ఆసి ఫాబాద్ జిల్లా కౌటాల నుంచి హైదరాబా ద్‌కు రెండు డీసీఎంలలో అక్రమంగా తరలి స్తున్న 32 పశువులను మందమర్రి టోల్ ప్లాజా వద్ద పోలీసులు పట్టుకున్నారు. డ్రైవర్లు ఎండీ.హైమద్, సయ్యద్ ఆలీమ్ వీరికి సహాయ సహకారాలు అందించిన హైదరాబాద్ మహద్దూర్‌పురకు చెందిన మీర్జా జావేద్, మూగజీవాలను సరఫరా చేసిన వాంకిడిలోని లక్ష్మీనగర్‌కు చెందిన సాధిక్‌లను అదుపులోకి తీసుకుని అనిమల్ క్రూయాల్టీ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసి నట్లు తెలిపారు. పశువులను సుల్తానాబాద్ లోని గోశాలకు తరలించినట్లు తెలిపారు.

వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయం

• మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహుల్

శిబిరంలో పాల్గొన్న పిల్లలతో అదనపు కలెక్టర్ రాహుల్

సీసీసీ నస్పూర్, జూన్ 13: పిల్లలు ఎలాంటి భావోద్వేగాలకు లోను కాకుండా భౌతిక, మానసిక వికాసానికి శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో హార్ట్‌ఫుల్‌నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా బ్రైటర్ మైండ్స్ వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయమని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బీ రాహుల్ అన్నారు. నస్పూర్‌లో నిర్వహించిన బ్రైటర్ మైండ్స్ వేసవి శిబిరం ముగిసింది. ఈ శిబిరంలో పాల్గొన్న పిల్లలకు ఆయన ధృవీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలోని వివిధ రకాల మాధ్యమాలు, పరికరాలతో మనుషుల ఆలోచన శక్తి క్షీణి స్తుందన్నారు. చిన్నతనం నుంచి పిల్లల మెదడుపై ఒత్తిడిని తగ్గిస్తూ వారు భావోద్వేగాలకు లోను కాకుండా విద్య, పోష కాహారం, మానసిక వ్యాయామం, మంచి నిద్ర, ఆధ్యాత్మి కమైన ప్రశాంత వాతావరణంలో పెరిగేలా కృషి చేయాల న్నారు. బ్రైటర్ మైండ్స్ శిబిరంలో మెదడుకు వ్యాయామం, ప్రాణాయామం, యోగ, ముద్ర, జ్ఞాపకశక్తి, ఆటలు, చిత్ర లేఖనం, తదితర మెదడు సంబంధిత ఆటలు ఆడించి, పిల్ల లను చైతన్యవంతులను చేయడం సంతోషంగా ఉందని తెలి పారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ డాక్టర్ వెంకటేశ్ పాలకుల, జోనల్ కో ఆర్డినేటర్ సతీశ్ జంజిరాల, తదిత రులు పాల్గొన్నారు.

వెంకట్రావుపల్లి గ్రామ కార్యదర్శిపై విచారణ

వెంకట్రావుపల్లెలో విచారణ చేస్తున్న డీఎల్పీవో ధర్మారాణి

జైపూర్, జూన్ 13: మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ కార్యదర్శిపై గురువారం అధికారులు విచారణ చేపట్టారు. ప్రజాపాలన దరఖాస్తులను నిర్లక్ష్యం చేసి ప్రభుత్వ పథకాలు రాక పోవడానికి గ్రామ కార్యదర్శే కారణమంటూ పలువురు గ్రామస్తులు ఈ నెల 10న కలెక్టర్, డీపీవోకు ఫిర్యాదు చేశారు. వారి ఆదేశం మేరకు గురువారం డీఎల్పీవో ధర్మా రాణి గ్రామంలో విచారణ చేపట్టారు. నివేదికను ఉన్నతాధి కారులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో అనిల్‌కుమార్ తెలిపారు.

బక్రీద్ వేడుకలను శాంతియుతంగా నిర్వహించాలి

• తాండూర్ సీఐ కే కుమారస్వామి

శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సీఐ కుమారస్వామి

తాండూర్, జూన్ 13: బక్రీద్ పండుగను శాంతియు తంగా నిర్వహించుకోవాలని తాండూర్ సీఐ కే కుమార స్వామి అన్నారు. తాండూర్ సర్కిల్ కార్యాలయంలో గురు వారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే అసత్యప్రచారాలను నమ్మవద్దన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యక్తులపై, వారి కదలికలపై నిఘా పెట్టినట్లు తెలిపారు. అనంతరం శాంతి కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ అన్ని పండుగలను శాంతి యుతంగా నిర్వహించేలా సహకరిస్తామని తెలి పారు.ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్ఐ సీహెచ్ కిరణ్‌కు మార్, వివిధ పార్టీల నాయకులు, ముస్లిం మత పెద్దలు, బీజేపీ నాయకులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వాహనాల తనిఖీ

వాహనాలకు తనిఖీ చేస్తున్న ఏవో శ్రీనివాస్

చెన్నూర్ రూరల్, జూన్ 13: ప్రభుత్వ నిషేధిత నకిలీ విత్తనాలను సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెన్నూర్ ఏవో శ్రీనివాస్ తెలిపారు. చెన్నూర్ ఏవోగా గురువారం బాధ్యతలు స్వీకరించి అన్నారం బ్యారేజ్ చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలను, గడ్డి మందులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. రైతులు విత్తనాలు కొన్న తర్వాత రసీదులు తీసుకోవాలని తెలిపారు.

అభివృద్ధి పనులు కొనసాగించాలి

• నిలిచిపోయిన రూ.28 కోట్ల పనులు
• ఎమ్మెల్యే వివేక్‌కు బీఆర్ఎస్ నాయకుల వినతి ప్రతం

ఎమ్మెల్యే వివేక్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న నాయకులు

చెన్నూర్ రూరల్, జూన్ 13: చెన్నూర్ మున్సిపాలిటీలో రూ. 28 కోట్లతో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కొనసాగించాలని కోరుతూ చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని హైదరబాద్ లోని ఆయన నివాసంలో కలిసి చెన్నూర్ బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజ్ మాట్లాడారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ బాల్క సుమన్ చెన్నూర్ అభివృద్ధి కోసం సుమారుగా రూ.28 కోట్ల నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి, పనులు ప్రారంభించారని తెలిపారు. కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చిన తర్వాత సీసీ రోడ్ల నిర్మాణ పనులు, డ్రైనేజీ పను లతో పాటు పలు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఎమ్మె ల్యేకు వివరించారు. గత ప్రభుత్వం నిధులను మంజూర్ చేసిన జీవో పత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. వెంటనే పనులు చేప ట్టాలని ఆయనను బీఆర్ఎస్ నాయకులు కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వివేక్ తక్షణమే అభివృద్ధి పనులు ప్రారం భించాలని ఉన్నత స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సీనియర్ నాయకులు రాంలాల్ గిల్డా తెలిపారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

ఇన్సూరెన్స్ చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామకృష్ణాపూర్, జూన్ 13: క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 5వ వార్డు అమరవాదికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నంది వెంకట స్వామి ఇటీవల పాముకాటుకు గురై మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ తరపున మంజూరైన రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అతని కుటుంబానికి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుద ర్శన్‌గౌడ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా బీఆర్ఎస్ పార్టీ కార్య కర్తలకు అండగా నిలుస్తున్నదని తెలిపారు. మంచిర్యాల జిల్లా బీఆ ర్ఎస్ బాల్క సుమన్ ప్రత్యేక చొరవ చూపి చెక్కు అందించేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రాణహిత ప్రాజెక్ట్‌ను నిర్మించాలి

• ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

రిటైర్డ్ ఇంజినీర్లతో కెనాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

దహెగాం, జూన్ 13 : ప్రాణహిత ప్రాజెక్టును నిర్మించాల్సిన అవ సరం ఉందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. రిటైర్డ్ ఇంజినీర్ల బృందంతో కలిసి గురువారం మండ లంలోని కమ్మర్‌పల్లి సమీపంలోని ప్రాణహిత ప్రధాన కెనాల్‌తో పాటు పీపీ రావు ప్రాజెక్ట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మిస్తే ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వరకు గ్రావిటీ కాలువ ద్వారా మిడ్‌మానేరు, అప్పర్ మానేరు, మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్‌లను నింపవచ్చన్నారు. ప్రాణహిత ప్రాజెక్ట్‌తో కేబీ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు సాగునీరు అందుతుందన్నారు. పీపీరావు ప్రాజెక్ట్‌లోని పూడికలను తీసి, ఆయకట్టుకు నీరందించాలన్నారు. త్వరలోనే రిటైర్డ్ ఇంజి నీర్ల బృందంతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ప్రాణహితపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇంజినీర్ల అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు భీమయ్య, ఇంజినీర్లు పుల్లారెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, రఘురాంరెడ్డి, వెంకటయ్య, హన్మంత్‌రెడ్డి, వెంకటరమణ, రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పనుల పరిశీలన

వేమనపల్లి, జూన్ 13 : మండలంలోని జిల్లెడ, సూరారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జరుగుతున్న పనులను గురువారం ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభమైనందున పనులు పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం బుయ్యారం, సూరారం గ్రామాల్లో మిషన్ భగీ రథ సర్వేను ఎంపీడీవో పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయుడు సత్య నారాయణ, పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యద ర్శులు వెంకటేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

చెన్నూర్ రూరల్, జూన్ 13: మండలంలోని ఎల్లక్కపేటలో ప్రభుత్వ పాఠ శాలలో విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న పుస్తకాలను ఎంపీటీసీ నగా వత్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

విద్యార్థుల ఇంటికి వెళ్లి.. అడ్మిషన్ ఇచ్చి..

మందమర్రి రూరల్, జూన్13: మండలంలోని ఆదర్శ(మోడల్) పాఠశా లలో ఆరవ తరగతిలో ప్రవేశం కోసం పరీక్ష రాసి ఎంపికైన ఇద్దరి విద్యార్థు లకు సరైన సమాచారం లేకపోవడంతో గురువారం విద్యార్థులు సీటు కోల్పోతరని భావించి ఆదర్శ(మోడల్) పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణా రెడ్డి,మరో ఉపాధ్యాయుడు అమీర్ పాషాతో కలిసి విద్యార్థుల ఇంటికి వెళ్లి ఇద్దరి విద్యార్థులకు అడ్మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా పేద విద్యా ర్థులు సీటు కోల్పోవద్దనే ఉద్దేశంతోనే వారి ఇంటికి వెళ్లి అడ్మిషన్ ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కు విద్యార్థులు విద్యా ర్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

మందమర్రి రూరల్,జూన్13: సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిం చాలని ఎంపీడీవో రాజేశ్వర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సదస్సు కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రమేశ్ కలిసి అధికారులు, జీపీ కార్య దర్శులకు అవగాహన కల్పించారు. ఇండ్ల పరిసరాల్లో మురుగునీటి నిల్వతో దోమలు పెరిగి వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవీందర్, ఈజీఎస్ ఏపీవో రజియా సుల్తానా, ఐకేపీ ఏపీఎం లలిత కుమారి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

15,16 తేదీల్లో వాలీబాల్ టోర్నీ

తాండూర్, జూన్ 13 : రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీస్‌లో భాగంగా ఈ నెల 15,16 తేదీల్లో తాండూర్ మండల కేంద్రంలోని మాదారం పోలీస్ స్టేషన్ గ్రౌండ్ లో నిర్వహించే వాలీబాల్ టోర్నీని విజయవంతం చేయాలని సీఐ కుమారస్వామి తెలి పారు. తాండూర్, భీమిని, కన్నెపల్లి మండలాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పాల్గొనే జట్లు పూర్తి వివరాల కోసం పోలీస్ స్టేష న్లలో తాండూర్ ఎస్ఐ 8712656575, భీమిని ఎస్ఐ 8712656578, కన్నెపల్లి ఎస్ఐ 8712656577, మాదారం ఎస్ఐ 8712656576 నంబ ర్లలో సంప్రదించాలని సూచించారు.

19న పొనకల్ వారసంతకు వేలం

జన్నారం, జూన్ 13 : మండలంలోని పొనకల్ గ్రామ పంచాయతీలో రోజు వారీ సంత, ప్రతి మంగళవారం నిర్వహించే వార సంతకు జూన్ 19న వేలం పాటను నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రాహుల్ తెలిపారు. వేలంలో పాల్గొనేవారు బుధవారం మధ్యాహ్నం డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

15న రేండ్లగూడలో పశువుల సంతకు వేలం

మండలంలోని రేండ్లగూడ గ్రామంలో ప్రతి సోమవారం నిర్వహించే పశు వుల సంతకు జూన్ 15న వేలం పాటను నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఎల్ శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి గల వారు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

ఆరుగురి బైండోవర్

చింతలమానేపల్లి, జూన్ 13 : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో గురు వారం ఎక్సైజ్ ఎస్ఐ సురేశ్ గుడుంబా తయారు చేసి అమ్మిన పాత నేరస్తులను బైండోవర్ చేశారు. లంబడి హెట్టి గ్రామానికి చెందిన తిరుపతి, అజ్మీరా సీతారాం నాయక్, పరమేశ్, ఇస్లావత్ తిరుపతి, పరశురాం, లావుడే పరమేశ్, రణవెల్లి ఆశీమ్ మండల్ గతంలో గుడుంబా తయారు చేసి విక్రయి స్తూ పట్టుబడగా బైండోవర్ చేశామన్నారు. మళ్లీ పట్టుబడితే లక్ష రూపాయల జరిమానా లేదా జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. అనంతరం వారికి తహసీల్దార్ నాగరాజ్ కౌన్సెలింగ్ ఇచ్చారు. వీరి వెంట ఎక్సైజ్ సిబ్బంది లింగయ్య, మంజుల, రవి కుమార్, మల్లేశ్, సాయి ఉన్నారు.

డబ్బా ఎక్స్ రోడ్ వద్ద 145 సెక్షన్ అమలు

చింతలమానేపల్లి, జూన్ 13 : మండలం లోని డబ్బా ఎక్స్ రోడ్డు వద్ద బుధవారం పోలీసులు 145 సెక్షన్ విధించారు. జ్యోతిబా పూలే విగ్రహం వద్ద ప్రహరీ నిర్మిస్తున్నారని ఆ భూమిలో నిర్మాణాలు చేపట్టవద్దని తహ సీల్దార్ నాగరాజ్ గౌడ్ ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. అసైన్డ్ పట్టేదారు ప్రహరీ నిర్మి స్తున్నారని జ్యోతిబాపులే అసోసియేషన్ సభ్యులు గుమిగూడారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకునే అవకాశం ఉందని డబ్బాలో 145 సెక్షన్ విధించినట్లు తహసీ ల్దార్ నాగరాజ్‌గౌడ్, ఎస్ఐ నరేశ్ తెలిపారు. 145 సెక్షన్ అమలులో ఉన్నందున గ్రామ స్తులు ప్రశాంత వాతావరణంలో ఉండాలని సూచించారు.

ప్రజాపాలన అర్జీల స్వీకరణ

దండేపల్లి, జూన్13: ఎన్నికల కోడ్ కార ణంగా ఆగిపోయిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. దండేపల్లి మండల పరిషత్ కార్యాయలంలో గురువారం అధికా రులు, సిబ్బంది దరఖాస్తులు స్వీకరిం చారు.ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, ఎంపీవో శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

జేఈఈ ర్యాంకర్‌కు సన్మానం



విద్యార్థిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, లెక్చరర్లు

వాంకిడి,జూన్ 13:జేఈఈ మెయిన్స్‌లో 1782 ర్యాంక్ సాధించి విద్యార్థి దుర్గం అర్జునను వాంకిడి ప్రభుత్వ కళాశాల ప్రిన్సి పాల్ సంపత్ కుమార్, ఉపన్యాసక బృందంతో కలిసి గురువారం శాలువాతో సన్మానించి అభినందించారు.

ఫెర్టిలైజర్ షాపుల తనిఖీ

ఫెర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏడీఏ

వేమనపల్లి, జూన్ 13 : మండల కేంద్రం తో పాటు గొర్లపల్లి, నీల్వాయి గ్రామా లోల్ని ఫెర్టిలైజర్ దుకాణాలను గురు వారం ఏడీఏ సురేఖ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిష్టర్లు, స్టాకు వివరాలను పరిశీలించారు. నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిం చినా, నకిలీవి అమ్మినా చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.వేమనపల్లి డీసీ ఎంఎస్ కేంద్రంలో యూరియా 40 టన్నులు, నీల్వాయి కేంద్రంలో 40 టన్నుల యూరియా త్వరలోనే అందుబా టులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏఈవో రుక్సార్ సుల్తానా సహ కార సంఘం చైర్మన్ వెంకటేశం తదిత రులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణగా సఖీ



అవగాహన కల్పిస్తున్న సఖీ కేంద్రం సభ్యులు

కౌటాల, జూన్ 13: మహిళలకు రక్షణగా సఖీ కేంద్రం ఎల్లవేలల అందుబాటులో ఉంటుందని సఖీ కేంద్రం సిబ్బంది పవిత్ర, జనాబాయి అన్నారు. గురు వారం మండలంలోని విర్దండి, వీరవెల్లి, విజయనగరం, పటేల్‌గూడలో పర్య టించి సఖీ సేవలపై అవగాహన కల్పిం చారు. బాలికలు, మహిళలు ఎలాంటి వేధింపులు, సమస్యలున్నా వెంటనే 181 నంబర్‌కు లేదా సఖీ కేంద్రాన్ని సంప్రదిం చాలన్నారు. సఖీ కేంద్రంలో న్యాయ సేవలు, వైద్యసేవలు, కౌన్సిలింగ్ సేవలు, పోలీస్ సేవలు అందుబాటులో ఉంటా యన్నారు. వారి వెంట సఖీ కేంద్రం సిబ్బంది రఘు, వినయ్, ఆయా గ్రామా ల అంగన్‌వాడీ కార్యకర్తలున్నారు..

బైక్ చోరీకి యత్నం

మంచిర్యాల ఏసీసీ, మే 13: మంచి ర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్డు కు చెందిన హనుమాన్ బోర్వెల్ వంగల రమేశ్ బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనం చోరీకి విఫలయత్నం చేశారు. బుధవారం రాత్రి ద్విచక్ర వాహనం పార్కింగ్ చేసి ఉంచగా గుర్తు తెలియని వ్యక్తులు హ్యాండిల్ లాక్ పగు లగొట్టి వాహనాన్ని నెట్టుకుంటూ కొంత దూరం తీసుకెళ్లారు. వాహనం స్టార్ట్ కాక వడంతో అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో బాధి తుడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

మిషన్ భగీరథపై సర్వే

కోటపల్లి: ఎడగట్టలో సర్వే చేస్తున్న జీపీ కార్యదర్శి

కోటపల్లి, జూన్ 13 : కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భగీరథపై అధికారులు గ్రామాల్లో సర్వే చేస్తున్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్య దర్శులు సర్వే వివరాలను యాప్ ద్వారా నమోదు చేస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ జేఈ బద్రీనాథ్ స్వామి తెలిపారు.

లక్షెట్టిపేట, జూన్ 13: లక్షెట్టిపేట మండలం లోని చందారం, వెంకట్రావుపేట, పాత కొమ్ముగూడెం, తిమ్మాపూర్ గ్రామాల్లో జరుగుతున్న మిషన్ భగీరథ సర్వే పను లను ఎంపీడీవో సరోజ గురువారం పరి శీలించారు. సర్వే పకడ్బందీగా నిర్వ హించి, వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో వెంట ఈజీఎస్ ఏపీవో వెంకటరమణ, పంచా యతీ సెక్రటరీలు ఉన్నారు.

నెన్నెల, జూన్13: నెన్నెల మండ లంలోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ కనెక్షన్ల సంఖ్య, నీటి సరఫరా, కుటుంబ సభ్యుల వివరాలను ఇంటింటా తిరిగి పంచాయతీ కార్యద ర్శులు, ఈజీఎస్ సిబ్బంది సేక రించారు.

లక్షెట్టిపేట : చందారంలో సర్వే పరిశీలిస్తున్న ఎంపీడీవో

కలెక్టర్‌కు వినతి

వినతిపత్రం అందిస్తున్న వీ సంతోష్

రెబ్బెన, జూన్ 13: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు గురువారం విన తిపత్రం అందించినట్లు రెబ్బెన జడ్పీటీసీ వేముర్ల సంతోష్ తెలిపారు. రెబ్బెన మండలంలో కేజీబీవీ నూతన భవనం, హెల్త్ సబ్ సెంటర్లను ప్రారంభించాలని, అసంపూర్తిగా ఉన్న సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయా లని, పైకాజీగూడ, రాంపూర్, పులికుంట, గోండుగూడ రోడ్లకు తారు వేసి వినియోగంలోకి తీసుకరావాలని, బస్ షెల్టర్ల నిర్మాణా నికి కృషి చేయాలని, కొండపల్లికి బీటీ రోడ్డు మంజూరు చేయా లని, తుంగెడ ప్రభుత్వ పాఠశాల, రెబ్బెన ఎన్‌టీఆర్ కాలనీల్లో బోర్ వెల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా శాఖల అధికారు లతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఎంపీ నగేశ్ కు సన్మానం



ఎంపీ నగేశ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

రెబ్బెన, జూన్ 13: ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గోడం నగేశ్‌ను ఆదిలాబాద్‌లోని ఆయన నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులుగౌడ్ తెలిపారు. అభి వృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసరి అజయ్‌గౌడ్ ఉన్నారు.

వాంకిడిలో గాలివాన

వాంకిడి, జూన్ 13: మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం సాయంత్రం 4 గంటలకు ఒక్కసా రిగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం 7 గంటల వరకు కురి సింది. గురువారం వార సంతకు వచ్చిన ప్రజలంతా ఇబ్బంది పడ్డారు. సరైన సమయానికి వర్షం కురియడంతో మండల రైత న్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దరఖాస్తు చేసుకోండి

కోటపల్లి, జూన్ 13 : కోటపల్లి మోడల్ స్కూల్‌లో 6, 7, 8 తర గతులకు సైన్ బోధించేందుకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. టీజీటీ సైన్స్ బోధించేందుకు బీఎస్సీ బయోసైన్స్ బీఈడ్, టీటీసీ కలిగిన అభ్యర్థులు ఈ నెల 15నసర్టిఫికెట్లతో కోటపల్లి మోడల్ స్కూల్‌లో జరగనున్న డెమో క్లాస్‌కు హాజరుకావాలని కోరారు.